# అనుబంధాలకు అర్థం ఏమిటి?

—మాదిరెడ్డి సులోచన

**మావారు** పోలీసు డిపార్టుమెంటులో పని చేస్తారు. ఆయన ఇంటికి రావటం. డ్యూటీకి వెళ్ళటానికి వేళా పాళా ఉండవు. సాధారణంగా వెళ్ళటం సమయానికే వెళ్తారుగాని, రావటం మాత్రం వూహించలేము. ఈ రోజు దీపావళి పండుగ. త్వరగా వస్తారనుకున్నాను. పది దాటినా ఇల్లు చేర లేదు.

ట్వింకి వారి కోసం చూచి నిదురపోయింది. బాబి అమ్మదగ్గ రున్నాడు. ఒక్కదానికి విసుగు వేసింది. ఆకలేస్తుంది. పండుగ రోజు అయినా కలిసి తినాలనుకున్నాను.

ఆవులిస్తూ కుర్చీలో వరిగాను. జావా ఆగిన చప్పుడయింది. ఉత్సాహంగా లేచి తలుపు తీశాను. ఆయనగారు కిళ్ళీ నములుతున్నారు.

"సారీ. శాంతీ! నువ్వు భాస్కర్ ఇంటి దగ్గరుంటా వనుకున్నాను. అందుకే అక్కడికి వెళ్ళి వస్తున్నాను" అన్నారు.

"ఎందుకో వెళ్ళాలనిపించలేదు" అన్నాను ఆయన రాగానే తలుపువేసి.

"వాళ్ళు మాత్రం చాలా బాధ పడ్డారు సుమా!" అన్నారు బూట్లు విప్పుకుంటూ.

"మీరు భోజనం చేస్తారా?" అన్నాను.

"భాస్కర్, పద్మ భోజనం చెయ్యనిదే వదలుతారా! నీకు చీర కూడా కొన్నాడు భాస్కర్!" అన్నారాయన.

"అలాగా..." అన్నాను. నా కళ్ళ ముందు వెలిసిపోయిన వాయిల్ చీర కట్టుకుని వదిగి దీనంగా చూచే భారతి కనిపించింది.

"నువ్వు భోజనం చెయ్యలేదు కదూ! అయితే వడ్డించెయ్యి, కంపెనీ ఇస్తాను" అన్నారాయన.

"వద్దులెండి. తిని వస్తాను" అన్నాను. ఆయనకు మొహమాటం చాలా ఉంటుంది. కడుపునొప్పని బాధపడతారు.

"పోనీ స్వీట్ ఇవ్వు" అన్నారు. నేను భోజనం చేస్తుంటే కాళ్ళు చేతులు కడుక్కుని వచ్చి కూర్చున్నారు.

పండుగ రోజు నేను ఏనాడు కొత్త బట్టలు కట్టుకోను. ఉత్సాహం ఉరకలేసే వయసులో పేదరికం అయితేనేం, నిరక్ష్యం అయితేనేం, మా ఇంట్లో ఏ పండుగా జరిగేది కాదు. నోరు తెరిచి అడిగినా —ఆప్యాయంగా, ఆర్తిగా నచ్చచెప్పలేదు మా అమ్మ.

"పోతూ పోతూ ఈ శనిగాళ్ళను నా గండాన వేసి పోయాడు" అంటూ చచ్చి స్వర్గాన ఉన్న మా నాన్నను తిట్టేది అమ్మ. దాంతో పండగ సంబరం కొండెక్కేది. కట్నాలు లేకపోయినా, నన్నిష్టపడి వివాహం చేసుకున్నారు శ్రీధర్. ఆయన నేను కావాలన్నది ఏవి వద్దనరు. అయినా, అడిగే ఉత్సాహం లేదు. పిల్లలకు వేసివూరుకుంటాను.

"నీ కంపెనీకని నేను వస్తే మవునంగా ఆలోచిస్తావేం? రచయిత్రినయి పోదామనే!" అన్నారాయన.

"చూడండి! రచయిత్రులంతా ఎప్పుడూ ఆలోచిస్తారనే కార్టూనిస్టుల పైత్యం ఆరగించకండి" అన్నాను.

"కోపం వచ్చేసిందే." నవ్వి, నా కిష్టమయిన పచ్చడి వడ్డించేశారు. నేనూ నవ్వేశాను. ఇద్దరమూ స్వీట్ తిన్నాము. అలసటగా ఉందేమో, ట్వింకిల్ పక్కన పడుకుని నిదురబోయారు.

నేను తలుపులన్నీ చూచుకుని వస్తుంటే ఫోన్ వచ్చింది. క్షణం నా గుండె కొట్టుకుంది. అయినా ఎత్తాను.

"హల్లో! ఎవరూ? భాస్కరన్నయ్యా! థాంక్స్. పని ఉంది. చీరలు ఎందుకు? అభిమానం చాలు" అన్నాను.

అతను నిష్ఠూరం ఆడి రేపు వచ్చి భోజనం చేసి, చీర కట్టుకుని వెళ్ళమన్నాడు.

"మంచిది" అన్నాను పొడిగా.

నిజంగా భాస్కర్‌గారి స్నేహం ఒక అపురూపమైన వరం లాంటిది. నా వివాహం అయ్యాక, శ్రీధర్ ఫ్రెండ్స్ క్లబ్బుకు రమ్మన్నారు.

"క్లబ్బులు, షికార్లు ఎందుకు?" అన్నాను కాస్త జంకుతూ. అక్కడ అంతా బాగా తెలిసిన వారు. నాగరికులుంటారేమో.

"క్లబ్బంటే నీకు సగభిప్రాయం లేనట్టుంది, శాంతీ! మా ఫ్రెండ్స్ క్లబ్బులో స్త్రీల విభాగం ప్రత్యేకంగా ఉంటుంది. అక్కడ కుట్లు, అల్లికలు, ఆట, పాటలే కాక, వర్కింగ్ విమెన్ కోసం ఒక క్రెష్, ట్యుటోరియల్స్ కూడా ఉన్నాయి" అన్నారు.

ఆయన కూడా వెళ్ళాను. నాకు ఫ్రెండ్స్ క్లబ్బు ఎంతగానో నచ్చింది. కాలక్షేపంకాక, కాలాన్ని సద్వినియోగం చేస్తున్నారేమో అనిపించింది. ఆ క్రెష్‌లో పిల్లలను చూస్తుంటే చాలా ఆనందంగా ఉండేది. అలా వెళ్తూ వెళ్తూ క్రెష్‌లో యాక్టివ్ మెంబరుగా మారాను. అక్కడే నాకు భాస్కర్, అతని శ్రీమతి పద్మతో పరిచయం అయింది.

"భాస్కర్ పెద్ద బిజినెస్ మాగ్నెట్. అతనికి సంబంధాలులేని సేవా సంస్థ లేదు" అన్నారు అందరూ.

ఒకసారి మా వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా అతడిని ఆహ్వానించాను. అతను మా కార్యకలాపాలు చూచి చాలా మెచ్చుకున్నాడు.

"మా పద్మ లేడీస్ క్లబ్బుకు వెన్నెముక మీరని చెబితే నమ్మలేదమ్మా! యు ఆర్ సూపర్బ్" అంటూ భాస్కర్ పొగడటం, ఆ తరువాత పరిచయం విడదీయరాని స్నేహంగా మారింది. అన్నయ్య అని నేను, చెల్లీ' అంటూ ఆయన పిలవటం పరిపాటి అయింది. ఏ పార్టీ అయినా నా సలహాలు అడిగేవారు. రెండు, మూడు సంవత్సరాలలో వాళ్ళింటి ఆడబడుచు కున్నంత చనువు సంపాదించాను. ప్రతి దీపావళికి నాకు కొత్త చీర, మా అందరికీ భోజనాలు అక్కడే పెట్టేవారు. పిల్లలు మామయ్య, మామయ్య అంటూ తిరిగేవారు.

"పిల్లికి భిక్షం పెట్టడు. సేవాసంస్థలకు దానం చేస్తున్నాడంటే ఏదో తన అవసరం కొద్దీ, తనకు పబ్లిసిటీ కావాలని. జాగ్రత్త" అన్నారు ఒకరిద్దరు భాస్కర్ గురించి.

చిన్న వయసులో భాస్కర్ స్వశక్తిపై పైకి వచ్చాడు. అందరికి అతనంటే ఏడుపు ఉండటం సహజమే ననిపించింది. ఆ అమృతమూర్తిని తలుచుకోని రోజు లేదు.

"అతను హోదాకు ప్రాణం ఇస్తాడు" అని కొందరన్నారు.

"మా కున్న పెద్ద హోదా ఏమిటని?" నవ్వుతూ వారి మాటలు కొట్టేశాను.

"మీ ఆయన పోలీసు ఆఫీసరు చాలదా?" అన్నారు.

ఇద్దరు స్నేహంగా ఉన్నా ఓర్వలేరీ జనం అనుకున్నాను. క్లబ్బులో నా మాటకు తిరుగులేని పరిస్థితి ఏర్పడింది. దానికి కారణం అన్నయ్య ఇచ్చే చందాలుకూడా నని నే నూహించాడు. బేబీ కేర్ సెంటర్‌కి ఆయా కావాలని వార్తాపత్రికలో అడ్వర్టైజ్‌మెంటు వేశాము.

చాలామందే వచ్చారు. అక్కడ పని చేయటానికి కావలసినది విద్యార్హతలు కాదు. సహనము, శాంతము, పిల్లలకు పంచి ఇవ్వగల ప్రేమ హృదయము.

"మీ పేరు?"

"భారతి!"

చటుక్కున తల ఎత్తాను. ఆ కంఠం మృదుమధురంగా, అత్యంత కోమలంగా ఉంది. ఎవరయి ఉంటారబ్బా? చిరుగులు పట్టిన పట్టుచీర భుజాల నిండుగా కప్పుకున్నది. ఆవిడను ఎక్కడో చూచినట్టు అనిపించింది.

ఎక్కడ చూచాను? నాకు గుర్తుకు రాలేదు.

"మీరు లోగడ ఎక్కడయినా పని చేశారా?" అన్నాను.

ఆమె అయోమయంగా చూచింది. మరుక్షణమే

చిన్నగా నవ్వింది. ఆ నవ్వు నాకు చిరపరిచితమైనట్టుంది.

"లేదు. మీరు ఎందుకడిగారో నాకు తెలుసు. ఒక్కసారి మనం భాస్కర్‌గారింట్లో కలుసుకున్నాం" అన్నది.

అవును. ఆమె చెప్పింది నిజమే. ఒక రోజు ఉదయమే ఆయన ఇంటికి వెళ్ళాను. వెళ్ళేసరికే బయటి వరండాలో అయిదారుగురు స్త్రీలు కూర్చుని ఉన్నారు. చివరగా భారతి కూర్చున్నది.

అత్తింటికి, పుట్టింటికి దూరం అయ్యాం. ఇద్దరు పిల్లలు పుట్టగానే ఆయన పోయారు. ఆ నాటి నుండి ఉద్యోగాన్వేషణలో తిరుగుతూనే ఉన్నాను" అన్నది.

ఆమె కంఠం లోని మృదుత్వానికి కరిగి పోయాను. ఆమె లోని సంస్కారానికి ముగ్ధురాలి నయ్యాను.

"మే మిచ్చేది చాలా తక్కువ. దాంతో మీ ముగ్గురి పొట్టలు నిండుతా యనుకోను" అన్నాను.

"ఏమీ లేనిదానికంటే ఏదో కొంత ఉంటే




"శాంతిమతిగారూ! నా కీ ఉద్యోగం ఇచ్చారంటే మూడు ప్రాణాలు నిలబెట్టిన వారవుతారు" అన్నదామె స్వచ్ఛంగా.

ఆమె వాలకం, కట్టుకున్న పట్టు చీర చూస్తే బ్రతికి చెడినట్టు కనిపించింది.

"మీకు మరే ఆధారం లేదా?"

"లేదమ్మా! మాది ప్రేమ వివాహం. అటు

నయం కదమ్మా. ఒక ఇంట్లో రొట్టెలు చేసి కాంపౌండు వూడ్చినందుకు చిన్న గది ఇచ్చారు. ఘరో రెండిళ్ళలో చపాతీలు చేస్తాను" అన్నది.

"చపాతీలా?"

"అవునమ్మా. మహారాష్ట్రీయులకు రొట్టెలే కావాలి. కిలో పిండి రోజూ చేస్తే నెలకు ముప్పై రూపాయలు ఇస్తారు" అన్నది.

"అవన్నీ చేసుకుని పనికి రాగలవా?"

"మీరు టైం చెప్పండి. ఆ సమయానికి వస్తాను" అన్నది.

నా కెందుకో భారతి అంటే ఒక విధమైన గౌరవం కలిగింది. ఆమెను అప్పాయింట్ చేశాను.

మూడు నెలలు గడిచాయి. ఒక్కనాడయినా భారతికి సంబంధించిన నింద, తిరస్కారాలు వినరాలేదు. నేను ఆఫీసులో పని చేస్తుంటే పిల్లలను లాలించే ఆ కంఠము వినిపించేది. అప్పుడప్పుడు లాలిపాటలు వినిపించేవి.

భారతి మంచి పాటకత్తె అని అర్థం అయింది అదే పాత పట్టుచీరతో వచ్చేది. మూడో నెలలో రెండు వాయిల్ చీరలు కట్టుకుంది.

"నమస్కారమండీ."

"నమస్తే, భారతీ! బాగున్నావా?" అంతే మా పరిచయం.

ఒక రోజు నేను వచ్చేసరికి ఇద్దరు మగపిల్లలు పిల్లలను ఆడిస్తున్నారు. ఒకడికి ఆరేళ్ళు. మరొకడికి ఎనిమిదేళ్ళు ఉండి ఉంటాయి. ముతక గుడ్డల్లో ముత్యాల్లా మెరుస్తున్నారు.

"గుడ్ మార్నింగ్ ఆంటీ?"

"మార్నింగ్! ఎవరు, బాబూ?"

"ఇక్కడ పని చేస్తారు చూడండి—భారతిగారు—ఆమె పిల్లలం" అన్నారు.

"ఆదేమిటి? పిల్లలను మీరు ఆడిస్తున్నారు?" ఆశ్చర్యంగా అడిగాను.

"మా అమ్మ రెండు రోజుల నుండి తీసుకు వస్తున్నారమ్మా. మంగమ్మకు జలుబు చేసిందట. అది పిల్లలకు అంటుకుంటుందట" అన్నాడు.

"రమేష్. సురేష్. . ." అంటూ భారతి వచ్చింది.

"ఏమిటమ్మా?" పెద్దవాడు అడిగాడు.

"ఆంటీని విసిగించవద్దు. మా అబ్బాయిలండీ . . ." అన్నది వినయంగా.

"ఏమిటి? వీళ్ళు బడికి వెళ్ళరా?"

భారతి ముఖంలో రంగులు మారిపోయాయి. "వాళ్ళ నాన్నగారు బతికి ఉండగా ప్రయివేటు బడిలో చేర్చారు. వాళ్ళ ఫీజులు, యూనిఫారాలు కుట్టించటం నాకు వీలుకాలేదు. వాళ్ళను బయటికి పంపేశారమ్మా. వచ్చే ఏడు ఏడయినా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తానమ్మా" అన్నది వినయంగా.

"రమేష్! నీకు మార్కులెలా వచ్చాయిరా?" కాజువల్‌గా అడిగాను.

"అన్నింటిలో తొంబయి, ఎనభై వచ్చాయమ్మా. ఒక హిందీలో మాత్రం పుస్తకం లేక యాభై వచ్చాయి" అన్నాడు దిగులుగా.

నా గుండెల్లో చెయ్యి పెట్టి కెలికి నట్లయింది. మార్కులు వచ్చినా చదవలేని దురదృష్టం.

"చూడు, భారతీ! భాస్కర్‌గారు తెలుసు కదా, వారు ఇలాంటి వాటికి చాలా సహాయం చేస్తుంటారు. నువ్వెళ్ళి విషయము చెప్పు—కాదనరు" అన్నాను.

భారతి వేదాంతిలా నవ్వింది. "అంతా మీలా సేవా భావంతో చెయ్యరు, శాంతిమతిగారూ! వారికి పేపర్లో ఫోటో పడాలి. పబ్లిసిటీ కావాలి. తమిచ్చే ప్రతీ రూపాయికి చప్పట్లు మ్రోగాలి. . ."

"భారతీ . . ." కోపంగా అరిచాను.

"క్షమించండి, శాంతిమతిగారూ! హద్దుమీరి నట్లున్నాను. కష్టాలు మనిషిని కాల్చి, సమస్యలను అన్ని వైపులా చూపిస్తాయి. మీరు మనుష్యుల్ని ఒక కోణంలోనే దర్శించారు" అని వెళ్ళిపోయింది.

ఒక చీర ఖరీదు పెడితే ఆ ఇద్దరి పిల్లల ఫీజు అవుతుందని ధైర్యం చేసి ఫీజు కట్టి, పిల్లలకు యూనిఫారం కుట్టించి ఇచ్చాను. భారతి కళ్ళలో కళ్ళలో నీళ్ళు నిండాయి.

"మీరు నా కంటె చిన్నవారో, పెద్దలో నాకు తెలియదు కాని,మనసు పెద్దదని నిరూపించుకున్నారు" అని నాకు పాదాభివందనం చేసింది. కసురుకున్నాను. ఆ వచ్చే జీతంతో ఇద్దరి పిల్లలతో భారతి ఉక్కిరి, బిక్కిరి అవుతుంది. అయిదారు నెలలు గడిచాయి. పిల్లలు ఇద్దరూ క్లాసులో ఫస్టు వచ్చారు. నా సంతోషం ఇంతా అంతా కాదు. నేనే పాసయినంత సంబరంగా ఉన్నది నాకు. ఆ రోజు సెంటర్‌కు వెళ్ళి నప్పుడు, భారతి చిరుగులు పట్టిన పాత చీరలో కనిపించింది.

"భారతీ! మంచివారు, చెడ్డవారు వస్తారు సెంటర్‌కు. ఖరీదయిన బట్టలు లేకపోయినా, శుభ్రమైనవి కట్టుకోరాదూ!" అన్నాను.

" నాకు బిడియంగానే ఉందండీ. నా కున్నది రెండే చీరలు. ఈరోజు బబ్లూకు విరేచనాలు అవుతున్నాయి. ఇందాక చీరంతా పాడు చేశాడు" అన్నది లజ్జితురాలయి.

"ఓ పరవాలేదు . . . ." అన్నాను. నేనే తొందర పడ్డానేమో. ఈ సింథటిక్స్ వచ్చాక అసలు చిరగనే చిరగవు బట్టలు. నా దగ్గరున్నాయి కాని, భారతి ఏమనుకుంటుందో!

ఆ రోజంతా చిరుగుల వాయిల్ చీరగట్టిన భారతే నా కళ్ళముందు కదిలింది. నేను ఇంటికి వచ్చే సరికి భారతి పిల్లలు, మా పిల్లలు ఆడుకుంటున్నారు.

"ఆంటీ! రోజా రావచ్చా . . ." ఆశగా అడిగారు.

"తప్పక, బాబూ" అన్నాను. మావారు ఏ అర్ధ రాత్రికో వచ్చి,ఉదయమే వెళ్ళిపోతారు. నాకు, పిల్లలకు కాలక్షేపంగానే ఉన్నది. ఒక రోజు భాస్కరన్నయ్య వచ్చాడు. పిల్లలు ఆడుకుంటున్నారు. ఆయన ముఖం గంభీరంగా మారిపోయింది.

"పద్మ రాలేదా?" అని వచ్చి కూర్చున్నాను.

"ఏడీ మా పోలీసు!" అన్నారు.

"పోలీసులను వెతకటానికి సి.ఐ.డి. ని పెట్టాలి మరి" అన్నాను. పనిపిల్ల మా ఇద్దరికి టీ తెచ్చి పెట్టింది.

"శాంతీ! ఈ పిల్లలు . . ." అతను బొమలు ముడిచి చూచారు.

"మరచేపోయాను, అన్నయ్యా! వీళ్ళ మా కేర్ సెంటర్‌లో ఆయాగా చేస్తున్న భారతి పిల్లలు. తెలివితేటలు విపరీతంగా ఉన్నాయి. కాని, తండ్రి లేడు. అమ్మ పేరున మీరిచ్చే స్కాలర్‌షిప్పు ఈ పిల్లలుకు ఇవ్వకూడదూ!" అన్నాను.

ఆయన గంభీరంగా మారిపోయారు. నేను భారతి గుణగణాలు, ఆమె ఎంత అభిమానవంతు రాలో చెప్పాను.

"మీకు ప్రొగ్రెసు కార్డ్స చూపిస్తాను—సంతోషిస్తారు." లేవబోయాను.

"ఆలోచిద్దాం" అని లేచాడు అతను.

వ్యాపారస్థులకు సవాలక్ష తల నొప్పు లనుకుని, అతడిని సాగనంపాను.

"ఆంటీ . . . ఆంటీ . . . ఈ రోజు కొత్త చిగురు పిల్లల కార్యక్రమం చూచివెళ్తాం" అన్నారు రమేష్, సురేష్.

మంచిదన్నాను. ప్రోగ్రామయ్యాక చీకటి పడింది.

"పదండి మిమ్మల్ని పంపించివస్తాను" అన్నాను మా పిల్లలను రమ్మంటే మొత్తం కార్య క్రమము చూడకపోతే టి. వి. వాళ్ళు వాళ్ళకు ఫైన్ వేస్తారన్నట్టు, సీరియస్‌గా చూస్తున్నారు.

పిల్లలు ఏవేవో కబుర్లు చెబుతుంటే వింటు న్నాను.

"మా ఇల్లు ఇదే, ఆంటీ, మీరెళ్ళండి" అన్నారు. ఒక పెద్ద మేడలో అవుట్‌హవుస్‌లో ఒక భాగం అది. అక్కడ భాస్కరన్నయ్య కారు చూచి కుతూ హలంగా లోపలికి వెళ్ళబోయాను.

"అన్నయ్యా! నీకిది న్యాయంకాదు. నేను నీ చెల్లెలి నని ఎవరితోను చెప్పలేదు." వెక్కి వెక్కి ఏడు స్తుంది భారతి.

"భారతీ! ఏనాడయితే నా మాట కాదని వివాహం చేసుకున్నావో ఆనాడే నీకు, నాకు ఎలాంటి సంబం ధము లేదు అని చెప్పాను." భాస్కరం గొంతు కఠినంగా ఉంది.

"మీరు చెప్పారు. మళ్ళీ నేను వచ్చానా, అడిగానా! సగం ఆస్తి నాకు రావలసింది నువ్వు అనుభవిస్తు న్నావు. నేను కావాలని అడిగానా! అమ్మ పేర స్కాలర్‌షిప్పులు ఇస్తున్నావంటే, దిక్కులేని వారితో చేరి వచ్చానే తప్ప చెల్లెలిగా అధికారం చూపుకోవా లని రాలేదు."

"శాంతి అంటే మాకు అభిమానం. ఆమె మా ఇంటి ఆడబడచు. ఆమె ద్వారా నన్ను సాధించాలని చూస్తున్నావేమో!"

"ఎంత పొరపాటు పడుతున్నావు. ఆమెను అడగండి. నీకు చేతులెత్తి దండం పెడతాను. నా ఉద్యోగం జోలికి రాకు . . ."

మూడు నిముషాలు నిశ్శబ్దంగా ఉంది వాతావరణం. ఆ తరవాత భాస్కర్ కారు వెళ్ళిపోయింది.

"రమేష్! నేను వచ్చానని అమ్మతో అనకండి. కోప్పడుతుంది" అని చెప్పి ఇంటికి వచ్చాను. నా తల తిరిగిపోసాగింది. అనుబంధాలకు అర్థం ఏమిటి? బ్లడ్ ఈజ థిక్కర్ దాన్ వాటర్ అంటారు. అంతా ఉత్తదే?! అన్న అష్ట ఐశ్వర్యాలతో తులదూగు తుంటే, చెల్లెలు దిక్కులేని దానిలా పరులముందు చేయి చాపి, రొట్టెలు చేసుకుని బ్రతకటమా?

మనిషిలోని దుర్మార్గుడు, నియంత ఇక్కడే బయట పడతాడేమో. తను అన్నదన్నట్టు జరక్కపోతే ఎంత కయినా దిగజారుతా రన్నమాట. నాపై ఇంత

శ్రీ కవితా వారి నూతన ప్రచురణలు
ఆంధ్రుల అభిమాన రచయిత(త్రు)ల నవలలు
ఈ నెలలోనే విడుదలయినవి

ఆదర్శాలు... పి. పద్మినీదేవి 15-00
(తొలి ఉషస్సుకి మైమరచి అనుకోని మలి ఉషస్సును అందుకోలేక తికమకపడిన ఓ అందాలసుందరి కథ)
అమరప్రేమ... కాకాని కమల 6-00
(ప్రేమ వేరు- పెళ్ళి వేరు- మనసు వేరు- మమత వేరు ప్రణయ జీవితానికి కొత్త అర్థము నిచ్చినదే ఈ నవల)
పెద్దక్క ......సోమంచి రామం 11-00
(జయశ్రీ సీరియల్) ఇది శాంత కథే కాదు ఇవాళ్టి సంఘంలోని చాలామంది స్త్రీ గాథలే ఈ నవల)

చిట్టిబాబు అపూర్వంగా చిత్రించిన నవలలు
సూర్యకాంతి .... చిట్టిబాబు 10-00
(వెలుగు వెన్నెల గోదారిలా సాగే చిరస్మరణీయ ప్రవంతి సూర్యకాంతి)
అనుభవం..... చిట్టిబాబు 10-00
(సెలయేటి పరుగల్లే బిరబిరా చకచకా మిమ్మల్ని గిలిగింత పెట్టే నవల)
మీకు కావలసిన పుస్తకాల ధరలో 1 రూ.. తగ్గించి M.O. చేసిన ఆర్డరుకి V.P.P. లో పంపగలము

శ్రీ కవితా పబ్లికేషన్స * మ్యాజియం రోడ్డు... విజయవాడ. 2

ఆప్యాయత కురిపిస్తున్నారు. రేపు నాకు, అతనికి భేదాభిప్రాయాలు వస్తే నా పనీ అంతేనేమో. అశాంతిగా దొర్లాను. నా మనసులోని మాట ఎవరకయినా చెప్పుకోవాలని ఉన్నది. ఎవరితో చెప్పను! ఎక్కడ చెప్పను. వారం రోజులు మావారు కంటికే కనిపించలేదు.

''శాంతీ! ప్రతీ విషయం అంత సీరియస్‌గా ఆలోచిస్తే ఎందుకూ పనికిరావు. టేకిట్ ఈజీ'' అన్నారు.

కాని, భాస్కరన్నయ్య ప్రతీ పని నాకు కృత్రిమంగా, ఏహ్యంగా కనిపించింది. దానికి తగినట్లే రమేష్, సురేష్ కూడా రావటం తగ్గించేశారు.

''భారతీ! పిల్లలు రావటం లేదేమిటి?''

''చదువుకుంటున్నారు, మేడమ్! ఒకసారి మీ ఇంటికి అలవాటయితే ఎప్పుడూ వస్తామంటారు.'' అన్నది నవ్వలేక నవ్వుతూ.

''బడి లేదు కదా . . .'' అన్నాను.

''అవుననుకోండి. ఇప్పటికే టి.వి, టి.వి. అంటూ గోల పెడుతున్నారు. రోజూ అలవాటయితే కష్టం. అన్నది ఇబ్బందిగా. ఎంత గుంభనం, ఎంత గాంభీర్యం!''

ప్రతీ వ్యక్తికి స్వేచ్ఛ స్వాతంత్ర్యా లున్నాయి. అభిరుచులు కలవనంతమాత్రాన చెల్లెలు, చెల్లెలు కాకపోతుందా! ఆమె అంతగా బాధపడుతుంటే నా కుటుంబం, నా స్నేహితులంటూ తిరగటం అన్యాయం. అక్రమం. న్యాయం, ధర్మము అంటూ ఉన్నాయని మరచిపోతే ఎలా?

''శాంతీ! నీ వాదన నీదేనా! వాళ్ళ వర్షన్ ఏమిటో వినరాదూ!'' అన్నారు విసుగ్గా.

నిజమే! భారతి వైపు నుండి ఆలోచించాను. వాళ్ళ వర్షన్ ఏమిటో? ఒక్కనాడు, మరచిపోయి అయినా తమ కో ఆడబడుచు ఉందని ఇద్దరూ అనలేదు. ఎంత గొప్పవారయినా, మరిచిపోతే మనుషులే కారేమో. ఈ విషయం ఎలా ఎత్తాలో అర్థం కాలేదు. అందుకే మావారితో అన్నాను ఈమాట.


''అబ్బబ్బ! ప్రతివారి మంచి చెడులు మన కెందుకు! మనకు సంబంధించినంత వరకు సొంత అన్నకంటే ఎక్కువగా చూస్తున్నాడు. ఇంకేం కావాలి! అతని వ్యక్తిగత విషయాలు నీ కెందుకు!'' ఈయన కసురుకున్నారు. నిజమే కాని, కన్ను మూసినా, తెరచినా చిరుగుల చీరతో నా కళ్ళ ముందు భారతే ప్రత్యక్షం అవుతుంది.

ఈ విషయం జరిగాక, రెండు నెలలు వూరు వెళ్ళి వచ్చాము. వార్షికోత్సవాలు, ఇంటి పనులతో భారతిదేవి విషయమే మరచిపోయాను. భాస్కర్ అన్నయ్యతో కూడా ఎక్కువగా కలిసే అవకాశం కలుగలేదు.

ఆ రోజు ఆఫీసులో కూర్చున్నాను. సంవత్సరం పాపను తీసుకుని వచ్చిం దొకావిడ.

''నమస్తే, మేడమ్! మా శ్వేతకు పునర్జన్మ ప్రసాదించింది మీ ఆయా భారతి. రేపు శ్వేత పుట్టిన రోజు. మీరు రావాలి. మీరు అనుమతిస్తే భారతిని కూడా పిలవాలని.''

''నా అనుమతి దేనికి? మీరు అక్కడ ఆమెను అందరితో సమానంగా చూస్తామంటే పిలవండి'' అన్నాను.




ఆమె వెళ్ళిపోయింది. శిశువిహార్ పిల్లలతో ఏర్పడిన అనుబంధం అర్థం కానిది. నేను కనిపించగానే సంబరపడిపోతూ ''ఆంటీ...ఆంటీ'' అంటూ గంతులు వేస్తారు. అందుకే శ్వేత కో బొమ్మ కొని పుట్టిన రోజు నాడు వెళ్ళాను. అప్పటికే ఆవరణంతా కల కల లాడుతుంది. పెళ్ళి అంత ఘనంగా చేస్తున్నారు. శ్వేత తండ్రికి భాస్కర్ మంచి స్నేహితుడు.

భాస్కర్నయ్య పెద్ద పాకెటు పట్టుకుని కుటుంబంతో వచ్చాడు. శ్వేత తల్లి వచ్చింది.

''ఈ శుభ సందర్భములో మా శ్వేత ఆరోగ్యం తీర్చిదిద్దిన భారతికి, శాంతిమతి గారు తన చేతుల మీదుగా చీర బహుకరిస్తారు'' అన్నది. నేను లేచి భారతిని పిలిచాను. చిరుగులు పట్టి, కుట్లు పడిన చీరలో బిడియ పడుతూ చీర అందుకుపోయింది. నేను ఒకర కంట భాస్కర్ వంక చూచాను. అతని ముఖంలోని రంగులు మారిపోయాయి. నేను వచ్చి కూర్చున్నాను.

''శాంతీ! ఈ భారతిని ఎందుకు పెట్టుకున్నావ్?''

''ఏమయిం దన్నయ్యా?''

''ఆవిడ చరిత్ర చెప్పుకోతగింది కాదు.''

''వారి చరిత్రల జోలికి వెడితే, ఈ ప్రపంచం, మనుషులే మిగల రన్నయ్యా! ఆవిడ పిల్లలు పాలిట ప్రేమమూర్తి. ఆమె శ్రద్ధాసక్తులకు నిదర్శనం శ్వేత'' అన్నాను కఠినంగా.

అతను ముఖం గంటు పెట్టుకున్నాడు. నేను అతని నోట భారతి విషయం చెప్పించా లనుకున్నాను. సాధ్యం కాలేదు.

''కోపం వచ్చిందా, అన్నయ్యా! ఆవిడ చెడ్డదే కావచ్చు. మన తోబుట్టువే ఆ స్థానంలో ఉంటే కోపగించుకుంటామా!''

అతని ముఖం నల్లగా మాడిపోయింది. మరుక్షణం నవ్వేశాడు.

''మనకెందుకండీ—ఆవిడ తిప్పలు ఏ వో ఆవిధ పడుతుంది'' అన్నది పద్మ. ఇద్దరూ తనకేం తెలియనట్లే నటించారు. ఆ రోజు నుండి నాకు తెలియకుండా నా మనసు వాళ్ళింటికి వెళ్ళటానికి ఎదురు తిరుగుతుంది. వాళ్ళింట్లో పొందే మర్యాద నాది కాదన్నట్లు, ఎవరి హక్కో నేను లాక్కున్నట్లు అనిపించేది. ఎప్పటిలాగే వారు దీపావళి పండుగకు పిలిస్తే పోలేకపోయాను. మావారు మాత్రం వెళ్ళి మరునాడు నాకు కావలసిన చీర తీసుకుని భాస్కర్, పద్మ వచ్చారు. ఆ చీర తీసుకోవటం బొత్తిగా ఇష్టంలేదు. ఎలా తిప్పి కొట్టను? ఎలా? అదే అర్థం కాలేదు.

''ఏమిటి, శాంతీ! మూడీగా ఉన్నావ్''

''అన్నయ్యా! ఈ చీర తీసుకోనందుకు ఏం అనుకోకు. మరి నాకు... నాకు . . . వేరే వారి దగ్గర బహుమతులు తీసుకోవటం మంచిది కాదుట'' అన్నా.

''మై గాడ్ ఎవరు చెప్పారు? ఎవరయినా జ్యోతిష్యుడా?''

అమ్మయ్య నువ్వే క్లూ ఇచ్చావ్ అనుకుని అతడే అని చెప్పాను. చాలా సేపు వాదోపవాదాలు జరిగాక, చీర తీసుకుని వాళ్ళు వెళ్ళిపోయారు.

రాత్రి శ్రీధర్ చీవాట్లు వేశారు.

''నా మనసు నాది. అతను సొంత చెల్లెలని వదలి నాకు చేయటం నాకేదో ఎబ్బెట్టుగా ఉంది'' అన్నాను. నాకు బాధగానే ఉంది. స్నేహపాత్రుడు. మేమంటే ప్రేమున్నవాడు... అలా దూరం కావటం. కాని ఏం చేయను! నాముఖంలో బాధ గమనించారేమో! శ్రీధర్ నా దగ్గరగా వచ్చారు.

''డోంట్ బి టూ సెంటిమెంటల్! అనుబంధాలకు అర్థము చెప్పలేము'' అన్నారు.

నిజంగా అంతేనా! రక్త సంబంధం అంటారే దానికేం విలువ లేదా! ఆలోచిస్తూ కూర్చుండిపోయాను. ★